


నిర్మల ఏ ముహూర్తాన బి. ఏ. పాసయిందో కాని ఇప్పటికీ నిరుద్యోగి గానే ఉండిపోయింది.

"నువ్వు చదివిన డిగ్రీకీ, ఉద్యోగానికి సంబంధం లేదే వెర్రి తల్లీ. . ." అని అనుభవజ్ఞులన్నప్పుడు నిర్మల పసిపాపలా నవ్వింది కాదు. ఎప్పుడో ఒకప్పుడు నవ్వుకోవాల్సి వస్తుందని తను కలలోకూడా అనుకో లేదు. అంతే ఆ మాటల్లో ఎంత నిప్పు సత్యముందో ఇప్పుడిప్పుడే అర్థమవుతూంది.

ఈ అయిదేళ్ళ లోను ఎన్ని ఆఫీసులు చూసింది తను! ఒకటా. . . రెండా. . .

వచ్చిన ఇంటర్వ్యూ వల్లా కళ్ళ కద్దుకుంది. పిలిచిన చోటు కల్లా పేరాశతో వెళ్ళింది. ఏదీ తనను వరించ లేదు కాని, ప్రతిదీ తన శక్తిని హరిస్తూనే వచ్చింది. "హానానికి సోపానాలు" నిలబడి రేపటి వెలుగు కోసం నిరీక్షించడం తోనే తన ఓపిక కాస్తా చచ్చిపోయింది. జీవితంలో పూర్తిగా ఓడిపోయింది. ఇక గెలుపు లేదనుకుంది. ఉద్యోగాన్వేషణలో పరుగెత్తి, పరుగెత్తి అలసి పోయింది. ఇక పరుగెత్తకూడ దనుకుంది. అలా అనుకుని వారం రోజులైనా తిరక్క ముందే, మళ్ళీ మోడు వారిన చెట్టుపై ఆశల చిగుళ్ళు వచ్చడంతో తిరిగి నిర్మల మళ్ళీ మొదటి కొచ్చింది.

అప్పుడే వచ్చిన ఇంటర్వ్యూ కాగితం గాలికి బల్లమీద రెపరెప లాడుతూంది.

విశ్వభారతి
విద్యానికేతన్
గుడివాడ

వరుసగా
7 సంవత్సరముల
నుండి
మెట్రిక్ నందు
100%
ఫలితములు

నర్సరీ నుండి....
10వ తరగతి
వరకు
ప్రత్యేక శిక్షణ!

వ్యవస్థాపకులు:
పి. శ్రీమన్నారాయణ

బాల బాలికలకు
ప్రత్యేకమైన
హాస్టల్స్ కలవు!

ఇదే చివరి అవకాశం.

తన జీవితానికే చావు బతుకుల సరిహద్దు.

ఈ ఇంటర్‌వ్యూ ఎలా ఉంటుందో మరి?

నిర్మల ఆ కాగితం అందించే రసాల సంకేతాల్ని తన అనుభవం నేర్పిన భాషలోకి తర్జుమా చేసు కుంటూ భవిష్యత్తును ఆరకాలుగా వూహించు కుంటూంది.

ఆ కాగితాన్ని చూస్తున్న కొద్దీ తనలో ఏదో చెప్పరాని కసి, విరక్తి పెరుగుతూ వచ్చాయి.

కసిగా ఆ కాగితాన్ని పడేసి పుస్తకం మధ్య పేజీల్లో దాచి దాచేసింది.

కొంత బరువు దింపినట్లయింది.

"నిర్మలా!..."

"నిర్మలా!"

నీలిమ పిలుపుతో నిర్మల కుర్చీ లోంచి లేచి నిలబడింది.

నీలిమ అప్పుడే స్నానం చేసి వచ్చి, షాంపూతో తడిసిన పొడుగాటి కురుల్ని టవల్‌తో ఒత్తు కుంటూంది.

"ఏమిటే ఆలోచనలో పడ్డావ్" చిర కునవ్వును పులిమేసుకుంటూ నీలిమ ప్రశ్నించింది.

"ఒక్క జీవితం అంటేనేనా"

"ఎప్పుడూ ఇంతేనే నువ్వు. నీ మాటలు ఒక పట్టాన అర్థం కావు. ఎక్కడో ఆకాశం అంచున నిలబడి మాట్లాడతావ్."

"అక్కడ శూన్యమేగా ఉండేది మరి."

"ని. . .ర్మ. . .లా" దగ్గు తెరలు చింపుకుని ఆ తలి గదిలోంచి నీరసంగా తెగిపోయిన అక్షరాలు వినిపించేసరికి నిర్మల, నీలిమ ఆ గదిలోకి నడిచారు.

* * *

మధ్యాహ్నం భోజనా లయాయి.

దొడ్లో వేపచెట్టు నీడలో నీలిమ, నిర్మల, తుంగచాప మీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటు న్నారు.

నీలిమ కింద పడ్డ వేప పళ్ళను అప్పుడప్పుడూ నోట్లో వేసుకుని చప్పరిస్తోంది.

"చాలా కాలమయింది కదే మనం కలుసుకుని! అప్పటికీ ఇప్పటికీ ఎన్ని మార్పులు! ముఖ్యంగా నువ్వు మరీ మారిపోయావనుకో బాగా ఒళ్ళు చేశావు" నిర్మల నీలిమ ఒళ్ళో తల పెట్టి పడుకుంటూ అంది.

"ఎన్ని సార్లు విన్నా ఎలా మాని కలలు కన్నావో, నిర్మలా! చెపితే నమ్మవు."

"ఏం—మా శ్రీవారు..."

"ఎవరి నిర్బంధానా నా కుండవ్. . .నేనే చొరవ చేసి రాలేక పోయాను —అంతే."

"వారినికూడా వెంట తీసుకుని రావలసింది.

"అలాగే అనుకున్నాను. అర్జెంటుగా బొంబే వెళ్ళాలని విన్న మార్నింగ్ ఫ్లయిట్‌లోనే ఆయన వెళ్ళిపోయారు ప్రైవేట్ కంపెనీ అంత ఇంతే అనుకో మొన్న రాత్రి ఎందుకో నీ మీద మనసు మళ్ళింది. అంతే. ఈ ఉదయం మెయిల్లో ఇక్కడ వాలిపోయాను.'

"ఎక్కడైనా చిలక జోస్యం చెప్పించుకున్నావా..."

"దేనికి?"

"ఏమీ లేదు ఇన్ని సంవత్సరాల నుంచీ ఈ నిర్మల ఇక్కడే నిశ్చలంగా, నిర్భయంగా పెళ్ళి పెటాకులు లేకుండా, ఉద్యోగం సద్యోగం లేకుండా ఉండి ఉంటుందన్న భావం నీ కెలా కలిగిందో కాని నాకు మాత్రం ఆశ్చర్యంగా ఉంది."

"మా వారు విన్న చాలా ఆప్యాయంగా చూసు కుంటారనుకుంటాను. పేరు. . ."

నిర్మల, ధోరణి మార్చింది.

"ప్రవీణ్. ఆయన పట్టే నాస్తిక వాది."

"ఐనా అందుకా మంగళసూత్రం లేదు."

"సరే కాని, నువ్వు పెళ్ళెందుకు చేసుకో లేదు. నీలిమ మళ్ళీ తన ధోరణి లోకి తిప్పుకుంది నిర్మలని.

"బాగుంది నీ పిచ్చి ప్రశ్న. నా కా పెళ్ళి. . ."

"ఏం నువ్వు పెళ్ళి చేసుకోవా."

"నాకు పెళ్ళెందుకే."

"అదిగో మళ్ళా ఆశ్రమ వాతావరణంలోకి వచ్చే స్తున్నావ్."

"అది కాదే"

"ఏది కాదు. నువ్వు ఆడదానివి కాదా. . . . నీకు కోర్కెలు లేవా?"

చివాలున ఒళ్ళోంచి లేచి పిచ్చిగా నవ్వింది నిర్మల, నీలిమ కళ్ళల్లోకి చూస్తూ.

"చూడు నీలా. . . నేను ఆడదాన్నే. వయసుతో పాటు వాంఛల్నికూడా పెంచుకుంటున్న దాన్నే. . . అయితే అది నా వరకే పరిమితం. . . నీ పిచ్చిగాని నన్నెవడు పెళ్ళి చేసుకుంటాడు చెప్పు? . . . అందం ఉందా. . . ఐశ్వర్యం ఉందా? ఈ రెండూ లేవు. పోనీ ఉద్యోగం మాత్రముందా. . . అదీ లేదు... పగలు చూస్తే రాత్రి కల్లోకి వస్తాను . . . పిచ్చిదానివి నువ్వంటే నన్ను ప్రేమించావు గాని, భూమిగా మీద మరే ప్రాణీ నన్ను కోరుకోదు." నిర్మల బుగ్గల మీద రెండు కన్నీటి బొట్లు దీనంగా జారాయి.

నీలిమ కళ్ళుకూడా చెమర్గిల్లాయి.

నీలిమ, నిర్మల హైస్కూలు చదువు దగ్గర నుంచి కాలేజీలో ఇంటర్మీడియట్ వరకు విడిపోకుండా వచ్చారు. శరీరాలువేరు ప్రాణం ఒక్కటిగాబతికినరంగనా స్నేహం వాళ్ళది. నీలిమ ఇంటర్మీడియట్ పాసయాక తండ్రి పోవడంతో, తల్లితోపాటు అన్నగారింటికి విజయవాడ వెళ్ళిపోయింది అప్పటి నుంచి నీలిమ సంగతులు నిర్మలకి తెలీకుండా పోయాయి. నీలిమ వెళ్ళిన మరుసటి సంవత్సరమే నిర్మల తండ్రికూడా హృదయాన్ని విశాలంగా పెంచుకుని ఈ విశాల ప్రపంచం వదిలి వెళ్ళిపోయాడు.

నిర్మల దగ్గరున్న పుస్తకాన్ని నీలిమ చేతి లోకి తీసుకొంది — మౌనంగా. పేజీల్ని తిప్పు తూంటే, మధ్యలో పొడుగాటి కవరు కనబడింది.

"ఇదేమిటి ..." పుస్తకంలో కనబడ్డ పొడు గాటి కవర్ని చూస్తూ అంది నీలిమ.

"ఇంటర్‌వ్యూ కాగితం ..."

"ఇవ్వాళే వచ్చినట్లుందే!"

"అవును. నీకు చూపించలేదు."

"ఎందుకని?"

"అంత విశేషం కాదు గనుక."

"అంటే?"

"ఈ ఇంటర్వ్యూకి నేను కొత్తదానా కాని, నా కీ ఇంటర్వ్యూలు కొత్త కావు."

నీలిమ కవర్లో కాగితం తీసింది.

"ప్రయివేట్ కంపెనీ అయితేనే, మంచి కంపెనీ! జీతం కూడా బాగుంది. యు ఆర్ ఫిట్ ఫర్ దిస్."

"ఆ డైలాగులు నువ్వు చెబితే కాదు. ఆ కుర్చీలో "ది గ్రేట్" చెప్పాలి. ఈ ఇంటర్వ్యూలున్నాయి చూశావూ. ఇవన్నీ పచ్చి ఎండమావులు. వీటి వెంబడి తిరగడమంత బుద్ధితక్కువ పని మరోటి ఉండదనుకో! ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరున్నాడు చూడు! వీడికి డబ్బూ దస్కంతో పనుండదట. "ఆడగాలి" సోకితే చాలట ... ఉద్యోగం గ్యారంటీ! ఇలాంటి నౌరవలు దేశంలో అక్కడక్కడ ఉండబట్టే మన బ్రతుకు లిలా తగలబడ్డాయి.

"షూట్ చేయాలి వెధవల్ని." కళ్ళలో ఎర్ర జీరలు మెరుపు తీగల్లా ప్రాకాయి.

"ఇన్ని సమస్యల తోరణాల్ని దాటుకొంటూ ఎలా బ్రతకాలో అర్థం కావడం లేదు, నీలా." నిర్మల నిరాశగా నిట్టూర్చింది.

"... ..."

"ఒక పని చెయ్యి, నిర్మలా. లోకం ఏదో అన్నదని దాన్నే నమ్మి కూర్చోడం కాదు. మేనేజింగ్ డైరెక్టర్ని ఒకసారి వెళ్ళి చూడు ..."

"నేనా?..."

"ఏం ... నువ్వే! నీ కొచ్చే ప్రమాదం ఏమీలేదు. నీ పరిస్థితి అంతా చెప్పి కాళ్ళా వేళ్ళా పడు. మనసు కరిగేలా మాట్లాడు! ఏమైనా దురుసుగా ప్రవర్తిస్తే నీకు తోచింది ఆ క్షణంలో చేసెయ్ ... ఎన్నాళ్ళని చస్తూ బ్రతుకుతాం?"

"ఆ ప్రయత్నం విరమించుకొంటేనే మంచిది, నీలా ..." నిర్మల పైకి లేచింది, బాగా పొద్దు పోవడంతో.

* * *

"ఉద్యోగం వచ్చిందే, అమ్మా ..." కవరు విప్పి విప్పడంతోనే నిర్మల సరాసరి తల్లి దగ్గరికి పరుగెత్తింది.

నదీ ప్రవాహంలో కొట్టుకుపోతున్న మనిషికి కొయ్యముక్క పూత దొరికితే ఎంతగా ప్రాణం మీద ఆశ పెంచుకొంటాడో నిర్మల ఆ రోజు అంత ఆశగా గాలి పీల్చుకొంది.

తను కూడా అందరి లాగే బతకొచ్చు! నిరాశలూ, నిట్టూర్పులూ ఉండవు.

ముఖ్యంగా తనో ఉద్యోగిని ... అందుకైనా పెళ్ళి కావచ్చుగ...

తల్లిని బతికించుకోవచ్చు ...

శిశిరం శలవు తీసుకొంది ...

వచ్చేదంతా వసంతమే ...

ఆ రాత్రి నిర్మలకి సరిగా నిద్రపట్టలేదు.

మర్నాడు నిర్మల ఉద్యోగంలో ప్రవేశించింది.


రాత్రి ఇంటికి వచ్చాక తిరిగొచ్చిన కూర్చుని నీలిమకి ఉత్తరం వ్రాసింది

"ప్రియాతి ప్రియమైన నీలిమకు."

ఉభయ కుశలోపరి. జీవితంలో మొదటిసారిగా పొందినంత ఆనందాన్ని నీ కిప్పుడు వ్రాస్తున్నాను. . . అందుకో. నీ నిర్మల 'ఉద్యోగిని' అయింది.

ఈ ఉదయమే వెళ్ళి ఉద్యోగంలో చేరాను. మేనేజింగ్ డైరెక్టర్ చాలా మంచివాడు. ఆయన గురించి మన మేదో ఆ రోజు మేపెట్టి నీడలో అవాకులూ చవాకులూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకున్నాము. ఆడదంటే పడి చస్తాడని, అటువంటి వాళ్ళని షూట్ చేయాలని మనం అపార్థం చేసుకుని ఉద్దేశం కొద్దీ ఏవేవో పిచ్చిగా మాట్లాడుకున్నాం. అదంతా కిట్టని వాళ్ళు సృష్టించిన చరిత్ర సారాంశం అని తేలిపోయింది.

ఇంటర్వ్యూ రెండు రోజులుండగా బంగళా కెళ్ళి, మేనేజింగ్ డైరెక్టర్ కామరాజుగార్ని కలిశాను. అర గంట సేపు నా బాధల బండీ అంతా ఆయన ఓపిగ్గా విన్నారు. . . ఉద్యోగం మాట ఎలా ఉన్నా నా బాధల్ని చెప్పుకునే అవకాశం కల్పించినందుకు ముందుగా ఆయన్ని అభినందించాలి. అందరూ పని ప్రయత్నిస్తూ వెళ్ళనున్నారు ... లా వెళ్ళి పదిహేను వారం రోజులకే అన్నట్లు ఉద్యోగంలో చేరాను. . . నువ్వు చెప్పు. నా ... ఏం పొంది నాకీ ఉద్యోగం ఇచ్చారాయన. . . ... గా ఆయన మహాత్ముడు. కామరాజుగారి ఉపకారానికి



ప్రాచీన శిల్పం

ఫోటో—కె. బి. ... తిరువీరపల్లి—14)

అజన్మాంతం ఋణపడే ఉంటాము. . . ఈ శుభ వార్తను ముందుగా నీకే అందిస్తున్నాను... అందుకో. ఉంటాను. ఉత్తరం వ్రాయి.

—నీ నిర్మల'

నిర్మల వ్రాసిన ఉత్తరం చదువుకున్నాక నీలిమకి ఎక్కడ లేని ఆనందం పుట్టుకొచ్చింది.

తృప్తిగా గాలి పీల్చింది.

* * *

"అయ్యగారున్నారా. . ."

"రేపు ఉదయం దొరుకుతారండి. . ."

"ఏం? ఇప్పుడు లేరా. . ."

"ఉన్నా, భోజనం చేసి నిద్ర పోతారండి. . . ఎవర్నీ పంపించొద్దన్నారు. . ."

"ఏం ఫరవాలేదు. . . సంధ్యాదేవిగారు వచ్చారని చెప్పు. . ."

"బాబుగారు కోప్పడతారండి...కేంపు నించొచ్చారు . . . ఉదయమే రండి. . . పది గంటల వరకు ఎక్కడికీ పోరు. . ."

"ఏమీ కోప్పడరు... నా పేరు చెప్పు. . ."

వాచ్‌మన్ అయ్యగారితో మాట్లాడొచ్చి, గేటు తలుపు తీశాడు.

"మీ పేరు" స్ప్రింగ్ చైర్ వూగింది.

"సంధ్యాదేవి. . ."

"ఏ వూరునుంచి వచ్చారు. . ."

"గుంటూరు నుంచి. . ."

"నిలబడే ఉన్నారే—కూర్చోండి. . ."

సంధ్యాదేవి చిన్నగా నవ్వింది.

"ఈ ఇంటర్‌వ్యూ చూడండి."

"అవును. . మేము పంపిందే. . ."

". . ."

"చెప్పండి. . ."

"ఈ కేండిడేట్‌కి తమరు దారి చూపించాలి."

"అదెట్లా. . ."

"మీ చేతిలో పని. . . తమరు దయ తలిస్తే ఈ కేండిడేట్‌కి ప్రాణం పోసిన వారవుతారు."

"నాకే పిటీ ... లేకపోతే ప్రాణం తీసినట్లేనా! ఇంటర్వ్యూలో ఆమె మార్కులు స్కోర్‌చేయాలి కదా ...!"

సంధ్యాదేవి మాట్లాడలేదు. ముందురు పడ్డ ముంగురుల్ని సుతారంగా చేత్తో సర్దుకొంది.

స్ప్రింగ్ చైర్లో కూర్చున్న పెద్ద మనిషి ఫిల్టర్ సిగరెట్ వెలిగించి—రెండు దమ్ములు లాగి—పొగని మెల్లు మెల్లుగా గాలిలోకి వదిలిపెడుతూ సంధ్యాదేవి వంక చూశారు.

నిండయిన విగ్రహం ... విశాలమైన కళ్ళు ... నవ్వినప్పుడల్లా సొట్టపడే ఎర్రటి బుగ్గలు ...

"బాగా రాత్రి పడిందే ..." అయ్యగారు సంధ్యాదేవి మెరిసే కళ్ళల్లోకి చూస్తూ, సౌమనస్యం ప్రకటించారు.

"ఎక్కడికి పోతారు ఈ రాత్రి ..."

సంధ్యాదేవి కళ్ళతో కృతజ్ఞతగా నవ్వింది. స్ప్రింగ్ చైర్ ఆ నవ్వుకి అటూ ఇటూ వూగింది.

'మీరు మాటిస్తే చాలు ... వెళ్ళిపోతాను. రాత్రికి బండుంది కూడా ..." లేచి నిలబడింది.

శరీరంనిండా గుత్తంగా అంటిపెట్టుకొన్న షిఫాన్ చీరలో సంధ్యాదేవిని చూడగానే షోకేస్‌లో బొమ్మ గుర్తుకొచ్చింది.

"ఈ రాత్రికి ఉండిపొండి— అంత శ్రమెందుకు ... మీ కేండిడేట్ విషయం ఆలోచిద్దాం."

సంధ్యాదేవి ఏం మాట్లాడలేదు.

మౌనంగా తల వంచుకొంది.

* * *

నీలిమ వెకిలిగా నవ్వుకొంది, గతం సినిమాలా కళ్ళ ముందు కదిలేటప్పటికి.

నిర్మల వ్రాసిన ఉత్తరాన్ని మరోసారి చదువుకొంది.

నిర్మల పిచ్చిది ... తనకు పెళ్ళయినట్లు, భర్త పెద్ద ఉద్యోగి అయినట్లు మదరాసు మహా పట్నంలో తనేదో హోదా వెలగబెడుతున్నట్టు చెప్పేయగానే నమ్మేసింది. అలా చెప్పకపోతే, నిర్మల తనని అసహ్యించుకొని కనీసం మాట కూడా మాట్లాడేది కాదేమో ... తను ప్రతి రాత్రి డబ్బున్న మగాడిని కామానికి "డేటింగ్" విధానంలో అమ్ముడుపోతోన్న "ఖరీదైన వ్యభిచారి" అని నిర్మలకి తెలిస్తే, క్షమించి వూరుకొనేదా! ...

పిచ్చిపిల్ల ... కామరాజుగార్ని పవిత్రంగా వూహించుకొని ఋణం తీర్చుకోలేనంటూ ఏవేవో వ్రాసేసింది ... సంధ్యాదేవి పేరుతో కామరాజుగారి ఒడిలో ఆ రాత్రి తను కరిగిపోయానని నిర్మలకేం తెలుసు? ... ఎవరు చెబుతారు ...

తను ఎలాగూ చెడిపోయింది. కామరాజుగారికి ఆ ఒక్కరాత్రి సుఖం ఇవ్వడంతో తను ప్రత్యేకించి చెడిపోయిందంటూ ఏమీ లేదు.

తను చేసింది త్యాగం కాకపోయినా — తన వృత్తి మరొకరికి జీవితాంతం భిక్ష పెట్టింది. అదే ఆమెకు బతుకు చివరి వరకు మిగిలే సంతృప్తి ...

చీకటిలో తను గబ్బిలంలా బతుకుతున్నా, నిర్మల జీవితానికో వెన్నెల తివాచీని పరిచింది. అంతకంటె వేరే ఆత్మ సంతృప్తి తనకేముంటుంది!

బయట నల్లటి ఫియట్ కారు నిలబడి ఉంది.

తనకీ నిరంతర సంఘర్షణ తప్పదు ...

నవ్వుతున్న లిప్‌స్టిక్ పెదాలతో నీలిమ వెళ్ళి అందులో కూర్చుంది.

*



డా॥ పి.వి.కె.రావ్, B.A.
సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్- వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...
రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.
SUVARNA


ఆ వేళ క్లాసులో మాస్టారు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులిస్తున్నారు. ఆ కార్డుల్లో ఆరునెలల పరీక్షల మార్కులు ఉన్నాయి.

"గోపీ ఫస్టు రాంక్ వచ్చాడు" అని చెప్పారు మాస్టారు. సూర్యం తప్ప మిగతా పిల్లలందరూ చప్పట్లు కొట్టారు సంతోషంతో.

సూర్యానికి అన్నింటిలోనూ చాలా తక్కువ మార్కులు వచ్చాయి.

తక్కువ మార్కులు వచ్చిన వాళ్ళు ఇంకా బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలనీ, ఎక్కువ మార్కులు తెచ్చుకున్న వాళ్ళతో పోటీపడి చదవాలనీ చెప్పారు మాస్టారు.

సూర్యం ఇంటికెళ్ళాడు. తన మార్కులు చూసి అమ్మా, నాన్న ఏమంటారో అని భయం పట్టుకుంది అతనికి. పోనీ మార్కులు చూపించకుండా ఉందామా అంటే, మాస్టారు నాన్నగారిచేత సంతకం పెట్టించి, రేపే తీసుకురమ్మన్నారాయె! ఎలా? అని ఆలోచిస్తున్నాడు సూర్యం.

ఆ రోజు రాత్రి సూర్యం వాళ్ళ నాన్న ప్రసాదరావుగారు ఇంటికి వస్తూనే "ఏరా సూర్యం! ప్రోగ్రెస్ కార్డు ఇచ్చారటగా! మీ మాస్టారు కనబడి చెప్పారే. ఏదీ ఇలా పట్రా!" అని అడిగారు.

సూర్యం బిక్క మొహం వేశాడు. ప్రసాదరావుగారు మళ్ళీ అడిగారు. ఇంక చూపించక తప్పలేదు. భయపడుతూనే కార్డు తెచ్చి ఇచ్చాడు సూర్యం.

సూర్యానికి వచ్చిన మార్కులు చూసి వాళ్ళ నాన్న బాగా కేకలేశారు, వచ్చే సారి కనుక మంచి మార్కులు తెచ్చుకోకపోతే ఇంట్లోంచి వెళ్ళగొడతానన్నారు.

సూర్యానికి చాలా భయమేసింది.

తనకు అంతగా తెలివి తేటలు లేవు. ఎంత చదివినా బుర్ర కెక్కదు. నాన్నేమో బాగా మార్కులు తెచ్చుకోకపోతే వెళ్ళగొడతానన్నారు. ఎలా? ఏం చేయాలి? అని ఆలోచిస్తున్నాడు సూర్యం.

అంతలో అతనికి ఒక ఉపాయం తట్టింది.

'గోపీ ఫస్టురాంకు వచ్చాడు. అతని